క్లుప్తంగా

పార్వతీపురం రూరల్ ఎస్సై బాధ్యతల స్వీకరణ


రూరల్ ఎస్సై దినకర్

పార్వతీపురంటౌన్: పార్వతీపురం రూరల్ ఎస్సైగా నియమితులైన దినకర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయన ఇప్పటివరకు పార్వతీపురం టౌన్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించారు. ఇప్పటివరకు రూరల్ ఎస్సైగా విధులు నిర్వహించిన సింహాచలం పార్వతీపురం మన్యం డీసీఆర్‌బీ ఎస్సైగా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో బాధ్యతలు తీసుకున్న ఎస్సై దినకర్ మాట్లాడుతూ పార్వతీపురం మండల పరిధిలో శాంతి భద్రతల పర్యవేక్షణకు నిరంతరం కృషి చేస్తానన్నారు.

మార్కెట్‌లో తాజా కూరగాయలు


మార్కెట్‌లో తాజా కూరగాయలు

పార్వతీపురంటౌన్: కార్తీకమాసంలో పార్వతీపురం జిల్లా కేంద్రానికి గిరిజన గ్రామాల నుంచి తాజా కూరగాయలు వస్తున్నాయి. కార్తీకమాసం కావడంతో అధికశాతం ప్రజలు శాకాహార వంటలపైనే ఆసక్తి చూపుతూ జిల్లా కేంద్రంలోని మార్కెట్‌లలో తాజా కూరగాయలు కొనేందుకు తరలివస్తున్నారు.

లక్ష్మీనృసింహ స్వామికి ప్రత్యేక అలంకరణ


ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన లక్ష్మీనృసింహస్వామి

సీతానగరం: మండలకేంద్రంలో సువర్ణముఖినది ఒడ్డున వేంచేసిన లక్ష్మీనృసింహ స్వామిని పూజించడానికి గురువారం భక్తులు ఆలయ ప్రాంగణంలో వందలాదిగా క్యూకట్టారు. కార్తీక మాసం ఏకాదశి, గురువారం లక్ష్మీనృసింహస్వామికి ప్రీతికరమైన రోజు ఆలయ ప్రధానఅర్చకుడు పీసపాటి శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు వేకువ జామునుంచే లక్ష్మీనృసింహ స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో అర్చకులు క్షీరాభిషేకం, కుంకుమపూజ చేయించారు. దూర ప్రాంతాల నుంచి ఉపవాసాలతో వచ్చిన భక్తులకు పూజలనంతరం ఆలయ ప్రాంగణంలో తీర్థప్రసాదాల వితరణ చేశారు.

సకాలంలో రేషన్ పంపిణీ


మాట్లాడుతున్న తహసీల్దార్ రాజశేఖర్

పాచిపెంట: ఎండీయూ ఆపరేటర్లు సకాలంలో రేషన్ పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని తహసీల్దార్ ఎం. రాజశేఖర్ అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎండీయూ ఆపరేటర్లు, వీఆర్వోలు, డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రణాళికాబద్ధంగా రేషన్ పంపిణీ చేపట్టకపోవడం వల్ల ఇటీవల పాంచాలిలో 460 మంది లబ్ధిదారులకు సుమారు 70 క్వింటాళ్ల బియ్యం అందలేదన్నారు. ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ఒకటో తేదీ ఉదయం ఆరు గంటల నుంచే రేషన్ పంపిణీ చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో సీఎస్‌డీటీ రంగారావు, ఆర్ఐ, తదితరులు, పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య నందించడమే లక్ష్యం


తామరఖండిలో విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ-2 ఎంవీ రమణ

సీతానగరం: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య నందించాలనే సంకల్పంతో ఎంఈఓల పర్యవేక్షణలో ఉపాధ్యాయులను నియమించినట్లు ఎంఈఓ-2 ఎంవీ రమణ అన్నారు. ఈ మేరకు గురువారం టీమ్ సభ్యులు తామరఖండి, బల్లకృష్ణాపురం, బగ్గందొరవలస పాఠశాలల్లో ఉపాధ్యాయుల బోధనతో పాటు విద్యార్థుల నోట్ బుక్స్‌ను పరిశీలించారు. కేజీబీవీలో ఎంఈఓ-1 జి.సూరిదేముడు ఆధ్వర్యంలో మానిటరింగ్ సభ్యులు అక్కడి విద్యాబోధనను పరిశీలించారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ శైలజ, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు 'జగనన్నకు చెబుదాం'

సాలూరు: కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పార్వతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం పది గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. అర్జీదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గ్రామస్వరాజ్యం జగనన్నతోనే సాధ్యం

● ఎమ్మెల్యే జోగారావు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగారావు

బలిజిపేట: గ్రామస్వరాజ్యం జగనన్నతోనే సాధ్యపడుతుందని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. ఈ మేరకు బలిజిపేట మండలంలోని పెదపెంకి-2సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డిపాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. దేశ చరిత్రలోనే ఏ సీఎం అమలుచేయలేనన్ని సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగన్‌మోహన్ రెడ్డిదేనన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం చూసి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎస్.పాపారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి.మురళీకృష్ణ, ఎంపీపీ నాగమణి, జెడ్పీటీసీ ఎ.రవికుమార్, మండల ఉపాధ్యక్షుడు వి.సాయిరాం, ఎంపీడీఓ విజయలక్ష్మి, మండల వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు గంగయ్య, మండల సచివాలయ కన్వీనర్ల సంఘం అధ్యక్షుడు శ్రీరాములునాయుడు, జగన్, జి.సత్యంనాయుడు, కె.వెంకటరమణ, సీహెచ్.సత్యం, జి.అప్పలనాయుడు, ఎ.పోలినాయుడు, ఎంపీటీసీ ఎ.రాజమోహన్, సంగంనాయుడు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ప్రభుత్వం అండ

భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వం అండగా ఉండి పట్టాభూములను పంపిణీ చేస్తోందని ఎమ్మెల్యే జోగారావు తెలిపారు. ఈ మేరకు మండలంలో చిలకలపల్లి, గౌరీపురం గ్రామాలకు చెందిన 42మంది భూమిలేని నిరుపేదలకు 27.65ఎకరాల భూమిని తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలకలపల్లిలో 13మందికి 10.19ఎకరాలు, గౌరీపురంలో 29మందికి 17.46ఎకరాలను పంపిణీ చేశామని, ఈ భూమికి వారికి సర్వహక్కులు కల్పిస్తూ పట్టాలు అందజేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎ.రవికుమార్, మండల ఉపాధ్యక్షుడు వి.సాయిరాం, వైఎస్సార్‌సీపీ మండల పార్టీ పి.మురళీకృష్ణ, తహసీల్దార్ అప్పలరాజు, ఎంపీడీఓ విజయలక్ష్మి, తదితర నాయకులు పాల్గొన్నారు.


బలిజిపేట: పట్టాలను అందిస్తున్న ఎమ్మెల్యే జోగారావు

జగనన్నను మళ్లీ ఆశీర్వదించండి

పార్వతీపురంటౌన్: ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారు కాబట్టే జగనన్నను మళ్లీ ఆశీర్వదించాలని మున్సిపల్ చైర్ పర్సన్ బోనుగౌరీశ్వరి కోరారు. 'ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని గురువారం పార్వతీపురం పట్టణ 2, 3 వార్డుల పరిధిలో నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ముందుగా పార్టీ జెండాను, సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కొండపల్లి రుక్మిణి, యిండుపూరు గున్నేశ్వర రావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మంత్రి రవికుమార్, జేసీఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, మున్సిపల్ కౌన్సిలర్‌లు, కోఆప్షన్ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


పార్వతీపురం టౌన్: వైఎస్సార్‌సీపీ జెండాకు వందనం చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి

మరోసారి ఆశీర్వదించండి

సాలూరు: జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు పిలుపునిచ్చారు. మున్సిపాలిటీలోని కోటవీధి సచివాలయం, మండలంలోని మావుడి సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సచివాలయాల పరిధిలో సంక్షేమ పథకాల వల్ల కలిగిన లబ్ధిని వివరిస్తూ రూపొందించిన డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ, జగన్ మోహన్‌రెడ్డితోనే సంక్షేమ, అభివృద్ధి పాలన సాధ్యమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ, వైస్ చైర్ పర్సన్ జర్జాపు దీప్తి, కమిషనర్ జయరామ్, ఎంపీడీఓ పార్వతి, వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్, సర్పంచ్ పీడిక సుదర్శనదొర, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు సువ్వాడ భరత్‌శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి దండి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.


సాలూరు: మావుడిలో డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

జగనన్నతోనే అభివృద్ధి


మక్కువ: మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు

మక్కువ: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందని జెడ్పీటీసీ సభ్యుడు మావుడి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మావుడి రంగునాయుడు అన్నారు. మండలంలోని కవిరిపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించడంతో పాటు, రానున్న ఎన్నికల్లో జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు వైఎస్సార్‌సీపీ నాయకులు సంజీవునాయుడు, విశ్వేశ్వర రావు పాల్గొన్నారు.

మేలును చూసి మద్దతివ్వండి..

పాచిపెంట: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో ప్రజలకు చేసిన మేలును చూసి మరోసారి ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించాలని ఎంపీపీ బడ్నాన ప్రమీల కోరారు. మండలంలోని విశ్వనాథపురం గ్రామ సచివాలయం పరిధిలో స్థానిక సర్పంచ్ గొర్లె పార్వతి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సచివాలయం పరిధిలో వివిధ లబ్ధిదారులకు అందించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలకు సంబంధించిన డిస్ ప్లే బోర్డులను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా.. వలంటీర్, సచివాలయ వ్యవస్థలతో మెరుగైన పాలన కావాలన్నా జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆ పార్టీ మండలాధ్యక్షుడు గొట్టాపు ముత్యాలనాయుడు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి, వైస్ ఎంపీపీ కోరిపల్లి రవీంద్రనాథ్, ఎంపీటీసీ సభ్యులు తాడంగి సింహాచలం, దండి ఏడుకొండలు, కాదల అన్నపూర్ణ, మాదల సత్యవతి, తోకల లక్ష్మి, గొర్లె గణపతి, కిర్ల కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


పాచిపెంట: సంక్షేమ, అభివృద్ధి పథకాలపై వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, తదితరులు

వెంకంపేటలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలు


వెంకంపేటలో వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్ శ్రీకాంత్

పార్వతీపురంటౌన్: ఫ్యామిలీ డాక్టర్ విధానం (ఎఫ్‌పీసీ) ద్వారా గ్రామాల్లో ఇళ్లవద్దనే వైద్యసేవలు అందిస్తున్నట్లు వైద్యాధికారి శ్రీకాంత్ తెలిపారు. ఈ మేరకు గురువారం పార్వతీపురం మండలం వెంకంపేట గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా 81 మందికి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయాన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నెలలో రెండుసార్లు వైద్య శిబిరాలు నిర్వహించి గ్రామస్తుల ఆరోగ్యం కోసం పెద్దపేట వేస్తున్నామన్నారు. గ్రామంలో 151 రకాల మందులు అందించడంతో పాటు, 17 రకాల రక్త పరీక్షలు ఉచితంగా చేస్తున్నట్లు తెలిపారు. గర్భిణులు, మంచాన పడి ఉన్న రోగుల ఇళ్లవద్దకే వెళ్లి వైద్యసేవలు అందించామని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యాన్ని పరిశీలించి వారిలో అనారోగ్యంగా ఉన్నవారికి మందులు అందజేయడంతోపాటు ఐరన్ మాత్రలను అందించామని వివరించారు. ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్న వైద్యశిబిరాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో 104 సిబ్బంది, ఆశ, ఎంఎల్‌హెచ్‌పీ, తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు, పెన్నుల పంపిణీ

సాలూరు: సత్యసాయి జయంతి సందర్భంగా స్థానిక శ్రీసత్యసాయి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సుమారు 300 మంది విద్యార్థులకు గురువారం పుస్తకాలు, పెన్నులు పంపణీ చేశబూరు. సత్యసాయి కళాశాల ఆవరణలో ఎంఈఓ రాజ్‌కుమార్, ప్రభుత్వ హైస్కూల్ హెచ్‌ఎమ్ అప్పలనాయుడుల చేతుల మీదుగా వీటిని అందించారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సత్యసాయి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ రంభ రజనీకాంత్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు సత్యనారాయణ, ప్రసాదరావు, గిరిబాబు, రాజు, గౌరీశంకరావు, సంతోష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్రా'ను విజయవంతం చేయండి

● ఎంపీడీఓ సూర్యనారాయణ


అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ సీహెచ్ సూర్యనారాయణ

మక్కువ: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ సీహెచ్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిసెంబర్ 15వ తేదీ నుంచి జనవరి 20 వరకు సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ వలంటీర్లు క్రీడాకారులను గుర్తించి యాప్‌లో వివరాలు నమోదు చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది, పీడీ, పీఈటీలు క్రీడాస్థలాలను గుర్తించి వాటి వివరాలు అందజేయాలని సూచించారు. వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్, క్రికెట్, తదితర విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు విజేతలకు ప్రశంసాపత్రాలతో పాటు నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎ. సూర్యనారాయణ, ఎంఈఓ పి. సత్యనారాయణ, ఏఓ శ్రీనివాసరావు, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

ఇంటింటి కుళాయిల నిర్మాణానికి భూమిపూజ


సీతానగరంలో భూమి పూజ చేస్తున్న జెడ్పీటీసీ ఎం.బాబ్జీ

సీతానగరం: మండలంలోని పెదభోగిలి పంచాయతీ చినభోగిలితో పాటు సీతానగరంలో ఇంటింటి కుళాయిల నిర్మాణం కోసం వైఎస్సార్‌సీపీ మండల సీనియర్ నాయకుడు బి.శ్రీరాములునాయుడు, జెడ్పీటీసీ బాబ్జీ, ఏఈ ఆర్.పవన్‌కుమార్, సర్పంచ్ జె.తేరేజమ్మ, ఎంపీటీసీ ఎస్.గౌరి గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా సీతానగరంలో రూ.55 లక్షలతో, రూ.24 లక్షలతో చినభోగిలిలో ఇంటింటి కుళాయిల పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఏఈ పవన్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల ననుసరించి పనులు చేపట్టాలని నిర్వాహకులను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఆర్వీ పార్థసారథి, ఎస్‌కురణ్‌కుమార్, కురమాన శ్రీనివాసరావు, వెంకటనాయుడు, రాము, ఇంజినీరింగ్ సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో కార్తీక శుద్ధ ఏకాదశి పూజలు



దీపదానం చేస్తున్న భక్తులు, పూజలందుకుంటున్న సత్యనారాయణస్వామి

పార్వతీపురంటౌన్: కార్తీకమాసంలో శుద్ధ ఏకాదశి పూజలను భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ మేరకు గురువారం సత్యనారాయణ స్వామి ఆలయంలో భక్తులు వేకువజామునుంచే బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు. కార్తీక దీపాలను వెలిగించి దీపదాన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. బెలగాంలోని వశువతినాథ్ బ్రహ్మసూత్ర శివాలయం, సంగంవలస రామాలయాల్లో సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు.

అయ్యప్ప సన్నిధిలో అన్నసమారాధన


అన్న ప్రసాదం స్వీకరిస్తున్న అయ్యప్ప భక్తులు

మక్కువ: మండల కేంద్రంలోని అయ్యప్ప సన్నిధానంలో గురువారం అన్నసమారాధన నిర్వహించారు. మావుడి సోదరుల ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మంది భక్తులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా తక్షణ సాయం అందజేత


బాధితురాలికి వైఎస్సార్ బీమా పరిహారం అందిస్తున్న రంగునాయుడు

మక్కువ: మండల కేంద్రానికి చెందిన గోపిశెట్టి శంకరరావు కొద్ది రోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద మంజూరైన రూ. 10 వేలను గురువారం స్థానిక సచివాలయంలో శంకరరావు భార్య అన్నపూర్ణకు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మావుడి రంగునాయుడు అందజేశారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ శివ ప్రసాద్, సచివాలయ కన్వీనర్లు కొత్తూరు శంకర రావు, పొన్నాడ కృష్ణ, సుబ్బరాజు పాల్గొన్నారు.

బడ్జెట్ ఆమోదం..


ప్రారంభ, ముగింపు నిల్వలను వివరిస్తున్న ఇన్‌చార్జ్ ఎంపీడీఓ పాత్రుడు

పాచిపెంట: ఎంపీపీ బడ్నాన ప్రమీల ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బడ్జెట్ సమావేశం నిర్వహించారు. 2023 - 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 76, 37,173 రూపాయలతో బడ్జెట్ ప్రవేశపెట్టారు. బడ్జెట్ ప్రారంభ నిల్వలు, ముగింపు నిల్వలు, అంచనా బడ్జెట్‌లనున ఇన్‌చార్జ్ ఎంపీడీఓ పాత్రుడు చదివి వినిపించారు. సభ్యులందరూ బడ్జెట్‌ను ఏకగ్రీవంగా ఆమోదించారు.

పిల్లల్లో న్యుమోనియా వ్యాధిపై అప్రమత్తం


న్యుమోనియా వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న డీఐఓ టి. జగన్‌మోహనరావు

పార్వతీపురంటౌన్: పిల్లల్లో న్యుమోనియా వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి.జగన్‌మోహనరావు సూచించారు. ఈ మేరకు ఆయన మండలంలోని అడ్డాపుశీల గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా సందర్శించి ఐదేళ్లలోపు పిల్లల ఆరోగ్య పర్యవేక్షణ వివరాలను రికార్డుల్లో పరిశీలించారు. పిల్లల్లో శ్వాస సంబంధమైన వ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ప్రాణాంతకమైన వ్యాధుల్లో న్యుమోనియా ఒకటని వ్యాధి లక్షణాలు గుర్తిస్తే వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా అక్కడ పిల్లల తల్లిదండ్రులకు, సిబ్బందికి పిల్లల్లో న్యుమోనియా లక్షణాలను ఏవిధంగా సులభంగా గుర్తించవచ్చునో వివరించి అవగాహన కల్పించారు. ఈ లక్షణాల్లో ముఖ్యంగా జలుబు,దగ్గు అధికంగా ఉండి త్వరత్వరగా శ్వాస తీసుకోవడం, శ్వాస తీసుకునేటప్పుడు పక్కటెముకలు కదలడం, అధిక జ్వరం రావడం,శ్వాస తీసుకునే సమయంలో శబ్దం రావడం, ఏమీ తినకపోవడం, తాగకపోవడం , అధికంగా నిద్రపోవడం వంటి లక్షణాల ద్వారా గుర్తించవచ్చని వాతావరణ మార్పులు, వ్యాధినిరోధక శక్తి తక్కువగా ఉండడం, పౌష్టికాహారం సరిగా తీసుకోని పిల్లల్లో న్యుమోనియా అధికమవుతుందని చెప్పారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ జయగౌడ్, ఏఎన్‌ఎం శాంతికుమారి, అంగన్వాడీ సిబ్బంది లక్ష్మి, అలివేలు, ఆశ కార్యకర్తలు ,పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా సత్యసాయిబాబా జయంతి


బలిజిపేట: పెదపెంకిలో సత్యసాయి మందిరంలో పూజలు చేస్తున్న భక్తులు

సీతానగరం: భగవాన్ సత్యసాయి బాబా జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం సీతానగరం మండలంలోని మరిపివలసలో గల సాయి బాబా మందిరంలో నిర్వాహకురాలు బి.వరలక్ష్మి ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పూజలనంతరం వేలాది మంది భక్తులకు అన్నసంతర్పణ చేపట్టారు. సాయంత్ర సాయిబాబా చిత్రపటాన్ని వాహనంలో ప్రతిష్టించి బాజాభజంత్రీతలో నగర సంకీర్తనలతో ఊరేగించారు.

పెదపెంకిలో..

బలిజిపేట: సత్యసాయి జయంతి వేడుకల సందర్భంగా గ్రామాల్లో సత్యసాయి మందిరాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అందులో భాగంగా పెదపెంకిలోని సత్యసాయి మందిరం వద్ద వి.తవిటి రాజు ఆధ్వర్యంలో పూజాకార్యక్రమాలను, వంతరాంలో సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఎయిడ్స్ దినం సందర్భంగా ముగ్గుల పోటీలు


హైపటైటిస్ బి,సి పరీక్షలను పరిశీలిస్తున్న జిల్లా లెప్రసి, ఎయిడ్స్, టీబీ నివారణ అధికారి డా. ఎం.వినోద్ కుమార్

పార్వతీపురం టౌన్: ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జగన్నాథరావు తెలిపారు. ఎయిడ్స్, హెచ్ఐవీపై అవగాహనలో భాగంగా గురువాం ఆర్‌సీఎం ప్రాంగణంలో పోటీలు నిర్వహించామన్నారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి టి.ప్రణీత, రెండవ బహుమతి పి.మల్లిక, మూడో బహుమతి ఎం.శ్రావ్య గెలుచుకోగా కన్సొలేషన్ బహుమతులను శ్రీలేఖ, సాయి గెలుచుకున్నారు.

హెపటైటిస్ బి.సి పరీక్షలు

జిల్లా ఆస్పత్రిలోని ఏఆర్‌టీ సెంటర్‌లో హైపటైటిస్ బి,సి పరీక్షలను గురువారం నిర్వహించారు. నెగిటివ్ వచ్చిన వారికి వ్యాక్సినేషన్ కార్యక్రమంను జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ నివారణ అధికారి డా. ఎం. వినోద్ కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రతి గురువారం జరుగుతుందని పార్వతీపురం మన్యం జిల్లా ప్రజలు ముఖ్యంగా హైరిస్క్ గ్రూపులో ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డా. సంధ్యారాణి, ఎం.సాక్షి గోపాల్ రావు, కౌన్సిలర్ కృష్ణమూర్తి, ప్రాజెక్టు మేనేజర్ ఎల్.శ్రీకాంత్ బాబు సిబ్బంది, ఎన్జీఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యపై పట్టుసాధించాలి


నారాయణపురం ఎంపీపీ-2 పాఠశాలలో రికార్డులు పరిశీలిస్తున్న ఎంఈఓ సామల

బలిజిపేట: పాఠశాలలో విద్యార్థులు విద్యపై మంచిపట్టు సాధించాలని ఎంఈఓ-1సామల సింహాచలం తెలిపారు. ఈ మేరకు మండలంలోని పాఠశాలలను మానిటరింగ్ బృందాలు గురువారం పర్యవేక్షించాయి. ఈ సందర్భంగా నారాయణపురం పాఠశాలను పర్యవేక్షించిన ఎంఈఓ సామల విద్యార్థులను పరిశీలించి విద్యార్థులకు రాత, చదువుపై మంచి పట్టు ఉండాలని సూచించారు. అందుకు 1వ తరగతి నుంచి తెలుగు, ఆంగ్లపదాలను స్పష్టంగా పలకడం, రాయడం నేర్చుకోవాలని చెప్పారు. ప్రాథమిక స్థాయిలోనే మంచి నైపుణ్యం సంపాదిస్తే ఉన్నత విద్యను అభ్యసించడం కష్టంకాదన్నారు. అనంతరం పాఠశాలల రికార్డులు పరిశీలించారు. ఎంఈఓ-1సామల సింహాచలం, బలిజిపేట స్కూల్‌కాంప్లెక్స్ పరిధిలో, ఎంఈఓ-2 కె.శ్రీనివాసరావు పెదపెంకి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో పాఠశాలలను పర్యవేక్షించారు. కార్యక్రమంలో వారితో పాటు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జయప్రసాద్, గౌరీశంకర్, రామారావు, భాస్కరరావు, సిబ్బంది పాల్గొన్నారు.